మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 40 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga
Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada



## 24న ఇంటర్ ఫలితాలు

హైదరాబాద్, (ప్రజా మంటలు):
తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాలు ఈ నెల 24న విడుదల కానున్నాయి. ఉదయం 11 గంటలకు విడుదల చేస్తామని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ప్రథమ, ద్వితీయ ఏడాది పరీక్ష ఫలితాలను ఇంటర్ బోర్డు ఒకేసారి వెల్లడించనుంది. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలను ప్రభుత్వం నిర్వహించింది. ఈ పరీక్షలకు దాదాపు 10 లక్షల మంది హాజరయ్యారు. మార్చి 10 నుంచి ఈ నెల 10 వరకు మూల్యాంకనాన్ని పూర్తి చేశారు. గతేడాదితో పోల్చితే ఈ సంవత్సరం 15 రోజుల ముందుగానే ఫలితాలు ప్రకటించనున్నారు. మార్కుల నమోదులో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. ఈ నెల మొదటి వారంలో ఓఎంఆర్ షీట్ల డీ కోడింగ్ చేశారు. మార్కులు ఆన్‌లైన్‌లో నమోదు చేసిన తర్వాత అన్ని విధాలా పరిశీలన చేశారు. ఎలాంటి సమస్యలు లేకపోవడంతో ఫలితాలను విడుదల చేయనున్నారు.



## భువనగిరి కోట.. కాంగ్రెస్ కంచుకోట

- ఆరునూరైనా రుణమాఫీ ఆపేదిలేదు
- ఆగస్టు15లోగా అమలు చేసి తీరుతాం
- వచ్చే పంటలో వడ్లకు రూ.500 బోనస్ ఇస్తాం
- నల్గొండ ఎన్నో పోరాటాలకు స్ఫూర్తినిచ్చిన గడ్డ
- మోదీ దెబ్బకు దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలన్నీ కుప్పకూలుతున్నాయి
- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేవలం ఆయన కుటుంబానికే ఉద్యోగాలు
- భువనగిరి ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి

### ప్రత్యర్థుల డిపాజిట్లు గల్లంతు చేస్తాం

భువనగిరి (ప్రజా మంటలు):
యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా చెబుతున్నా.. ప్రపంచం తలకిందులైనా సరే ఆగస్టు 15లోగా రూ.2లక్షల రైతు రుణమాఫీ అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించిన ర్యాలీలో సీఎం ప్రసంగించారు. "నల్గొండ జిల్లా ఎన్నో పోరాటాలకు స్ఫూర్తినిచ్చిన గడ్డ. భువనగిరి కోట.. కాంగ్రెస్ కంచుకోట అని ఎన్నోసార్లు నిరూపించారు. సీఎం పదవిని నేను ఏనాడూ గర్వంగా భావించలేదు..



బాధ్యతగా నిర్వర్తిస్తున్నా. మోదీ దెబ్బకు దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలన్నీ కుప్పకూలుతున్నాయి. వ్యవస్థలను చెరబట్టి విపక్షాలను బెదిరించేందుకు వాడుకుంటున్నారు. ఎన్నో రైతు ఉద్యమాలు చేసిన కమ్యూనిస్టులను కేసీఆర్ ఏనాడూ గౌరవించలేదు. మోదీ ప్రభుత్వాన్ని దించేందుకు కమ్యూనిస్టులు కాంగ్రెస్‌తో కలిసి వచ్చారు. పదేళ్లపాటు భారాస ప్రభుత్వం మోదీకి మద్దతిచ్చింది. కేంద్రం తెచ్చిన అన్ని బిల్లులకు భారాస ఎంపీలు మద్దతిచ్చారు. పదేళ్ల భారాస పాలనలో పేద బిడ్డలెవరికీ ఉద్యోగాలు రాలేదు. కేసీఆర్ కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు మిగతా 4లో..


## రైల్వే వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారు

- రాహుల్ గాంధీ ఆగ్రహం



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):
బీజేపీ నేతృత్వంలోని కేంద్రం రైల్వే వ్యవస్థలను నిర్వీర్యం చేయాలని చూస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. రైల్వేలను తన స్నేహితులకు విక్రయించేందుకు ఓ సాకు చూపుతోందని ఆరోపించారు. ఈ సందర్భంగా ఓ ట్విటర్ యూజర్ షేర్ చేసిన వీడియోను రాహుల్ గాంధీ రీట్వీట్ చేస్తూ.. రైలు ప్రయాణికుల కష్టాలను చూపించారు. రిజర్వ్ బోగీలోనూ ప్రయాణికులు కిక్కిరిసిపోయిన వైనాన్ని, బోగీలో చోటులేక టాయిలెట్ లో కూర్చుని ప్రయాణిస్తున్న అవస్థను ఈ వీడియోలో చూపించారు. మోదీ పాలనలో రైలు ప్రయాణం శిక్షగా మారిందని, జనరల్ బోగీలను తగ్గించి 'ఎలైట్ రైళ్ల'(లగ్జరీ ట్రైన్లను) మాత్రమే ప్రోత్సహిస్తుందన్నారు.
తద్వారా అన్నీ వర్గాల రైల్వే ప్రయాణికుల్ని ఇబ్బంది పెడుతోందంటూ ఎక్స్ వేదికపై పోస్ట్ చేశారు. కన్ఫర్మ్ చేసిన టిక్కెట్లతో కూడా ప్రజలు తమ సీట్లపై ప్రశాంతంగా కూర్చోలేక పోతున్నారని ఆయన పేర్కొన్నారు. సామాన్యులు మరుగుదొడ్డిలో దాక్కుని లేదా నేలపై కూర్చొని ప్రయాణం చేయవలసి వస్తోందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.' మోదీ ప్రభుత్వం తన విధానాలతో రైల్వే వ్యవస్థలను బలహీన పరచి .. రైల్వేను తన స్నేహితులకు

### ప్రజా నాడి




### పంటనష్టానికి పరిహారం అందిస్తాం

- ఈసీని కోరతాం: మంత్రి తుమ్మల 2లో..

### నాలుగేళ్ల డిగ్రీతో ఇకపై నేరుగా పీహెచ్‌డీ

- యూజీసీ కీలక నిర్ణయం 4లో..

### రాహుల్ గాంధీకి స్వల్ప అస్వస్థత..

- ఇండియా కూటమి ర్యాలీకి దూరం 4లో..

### ఇండియా కూటమిలో లుకలుకలు

- ప్రధాని మోదీ 4లో..

# మొదటి దశలో బిజేపి పై ఇండియా కూటమిదే పైచేయా ?

- ఉత్తర భారతంలో కూటమిపై చేయి సాధించేనా?
- తమిళనాడులో బిజేపి కనిపించని అవకాశాలు ?
- ఉత్తరభారతంలోని 62 సీట్లలో బిజేపి ఆధిక్యత నిలబెట్టుకొంటుందా?



(సిహెచ్. వి. ప్రభాకర్ రావు)
భారతదేశ ప్రజాస్వామ్య ఎన్నికల పండగలో మొదటి దశలో 21 రాష్ట్రాలలో 102 పార్లమెంట్ సీట్లకు పోలింగ్ విజయవంతంగా పూర్తయింది. ఈ ఎన్నికల్లో 1635 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరిశీలించుకొంటున్నారు. ఇందులో పురుషులు 1490 మంది ఉండగా, 135 మంది మహిళలు ఉన్నారు. ఎన్ని మాటలు చెప్పినా, మహిళలకు రావలసినన్ని సీట్లను ఏ పార్టీ కూడా ఇవ్వలేదు. గత ఎన్నికల్లో బిజేపి కూతమికన్నా, కాంగ్రెస్ కూటమి ఎక్కువ సీట్లు గెలుచుకోండి. ఈ దశలో ఎన్నికలు జరిగిన రాష్ట్రాలలో, ఒక్క తమిళనాడు తప్ప మిగతా అన్ని రాష్ట్రాలలో బిజేపి ఎక్కువ సీట్లు గెలుచుకొంది. కానీ ఈసారి పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని పరిశీలకులు అనుకొంటున్నారు. మొదటి దశలో జరిగిన 102 రెండు స్థానాలలో, తమిళనాడు, పుదుచ్చేరి లలోని 40 సీట్లను మినహాయిస్తే మిగిలిన 62 సీట్లలో అధికశాతం సీట్లు బిజేపి %-%ఎన్ డి ఏకూటమివే. రాజస్థాన లోని 12 సీట్లు, ఉత్తరప్రదేశ్ లోని 8 సీట్లు, మధ్యప్రదేశ్ లోని 6, అసోం 5, బెంగాల్ లోని 3 సీట్ల తో సహా మిగతా అన్నీ చోట్ల ఎన్ డి ఏ కూటమిదే పై చేయి. తమిళనాడులో తన ఉనికి చాటుకొనే ప్రయత్నం చేస్తున్నా, ఇక్కడ లాభించే దానికన్నా మిగతా రాష్ట్రాలలో ఎక్కువ నష్టం జరిగే అవకాశం ఉందని చెప్పుకొంటున్నారు.
గత ఎన్నికల్లో జాతీయ సమస్యల ప్రధానంగా ప్రజల వద్దకు వెళ్ళిన బిజేపి, ఈ సారి అలాంటి జాతీయ సమస్యలను ప్రజల వద్దకు తీసుకపోలేక భావిస్తున్నారు, ఇంత వరకు మొదటి దశలో పోలింగ్ పూర్తయిన 102 నియోజక వర్గాలలో, స్థానిక సమస్యలే ఎక్కువ ప్రధాన పాత్ర వహిస్తున్నట్లు తెలుస్తుంది. పశ్చిమ ఉత్తర ప్రదేశ్, రాజస్తాన్, హర్యానా, డిల్లి చుట్టుప్రక్కల గల నియోజక వర్గాలలోని రైతులలో ఉన్న ఆక్రోశం, బిజేపి పట్ల వారి వైఖరి ఈ ఎన్నికల్లో ప్రధానంగా ప్రభావం చూపుతుంది.
పశ్చిమ బెంగాల్ లోని పూంఛ్ బీహార్ ప్రాంతంలో జరిగిన 4 పార్లమెంట్ సీట్ల పోలింగ్ లో బిజేపికి అనుకూల ఫలితాలు రాకపోవచ్చని అనుకొంటున్నారు. అనేక ప్రయత్నాలు చేసినా, గత ఎన్నికల ఫలితాలను సాధించలేకపోవచ్చు. పశ్చిమ బెంగాల్ లో గత ఎన్నికల్లో హిందూతవాన్ని నమ్ముకొని 18 సీట్లు గెలువగలిగింది. అలాగే ఈసారి సి.ఏ.ఏ. చట్టం ఆధారంగా హిందువులను ఏకీకృతం చేయాలనే ప్రయత్నం అంతగా ఫలించడం లేదనే చెప్పుకోవచ్చు. బిజేపి హిందూ- ముస్లిం ల మధ్య ద్వేషం - దూరం పెంచి ఈ ఎన్నికల్లో లాభపడాలనుకొన్న బిజేపికి ఒక చక్కని అవకాశంగా "సందేశ్ కాలి" సంఘటన ను వాడుకొనే ప్రయత్నం చేసింది. బాడితురాలికి పార్లమెంట్ టిక్కట్టు కూడా ఇచ్చింది. కానీ ఎన్నికల్లో బిజేపికి ఈ సంఘటన అనుకొన్న రీతిలో లాభించక పోవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు.
బీహార్ లో బిజేపి దూకుడును అడ్డుకొనేందుకు ఆర్ జె డి అధినేత లల్లూ ప్రసాద్ యాదవ్ వేసిన ఎత్తులో భాగంగా, నితీశ్ కుమార్ బిజేపిని ఒంటరిగా అన్నీ సీట్లకు పోటీ చేయకుండా కట్టడి చేశాడనే కొత్త వాదం ప్రచారంలోకి వచ్చిని. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో బిజేపి, చిరాగ పాశ్వాన్ ను అడ్డుపెట్టుకొని, నితీశ్ కుమార్ పార్టీ జనతా దళ్ ఎక్కువ సీట్లలో గెలవకుండా కట్టడి చేశాడానే విషయం అందరికీ తెలిసిందే. అదే రీతిలో ఈ సారి నితీశ్ - లల్లూ ప్రసాద్ లు ముందుగా వేసుకొన్న ప్రణాళికా ప్రకారమే విడిపోయి, పార్లమెంట్ ఎన్నికల్లో బిజేపి ని కట్టడి చేయాలని పాయత్నిస్తున్నట్లు తెలుస్తుంది.
మొదటి దశ పోలింగ్ జరిగిన నాలుగు స్థానాలలో జరిగిన తీరును విశ్లేషిస్తున్న పరిశీలకులు, బిజేపి అభ్యర్థులకు తమ పార్టీ ఓటర్లు వోటువేయాకుండా, పరోక్షంగా ఇండియా కూటమికి మేలు జరిగేట్లు నితీశ్ కుమార్ వ్యవహరించి, 2019లో బిజేపి చేసిన మోసానికి ప్రతీకారం తీర్చుకొంటున్నాడనే ప్రచారం బాగా జరిగుతుంది. అలాగే ఇటీవలి కాలంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలలో కూడా, ప్రధాని మోడి తో కలిసి ఒకే వేదికను పంచుక్కవక పోవడం కూడా ఈ ప్రచారానికి మద్దతు చేకూరుస్తుంది.
ఇక రాజస్థాన్ లో జరిగిన 12 లోకసభ స్థానాల పోలింగ్ లో, గత అసెంబ్లీ ఎన్నికళాపోలింగ్ సరళిని పరిశీలిస్తే, 9 లోకసభ స్థానాలలో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ వచ్చింది. ఇందులో 10 సీట్లు కాంగ్రెస్, ఒకటి సిపిఐ ఏం, మరొకటి ఆర్ ఎల్ జె లు పోటీ చేస్తున్నాయి. ఈ ప్రాంతాలలో నిరుద్యోగం, మౌలిక వసతుల లేమి తో పాటు, రైతుల అసంతృప్తి, నాగౌర్ పార్లమెంటు సీట్ ఫరిధిలోని మాలి జాతి వారు షెడ్యూల్ జాతి లో చేర్చాలనే డిమాండ్ కూడా బిజేపికి వ్యతిరేకంగా పనిచేస్తుందని అనుకొంటున్నారు. గత ఎన్నికలలోకన్నా, ఈసారి దాదాపు 6 శాతం పోలింగ్ తక్కువ కావడం కూడా, బజపకే నష్టం చేకూరుస్తుండవచ్చనే ప్రచారం జరుగుతుంది. ఉత్తరప్రదేశ్ లోని 8 సీట్లలో కాంగ్రెస్ కూటమికి గెలిచే అవకాయశులు ఉన్నాయ్అని అనుకొంటున్నారు. పశ్చిమ ఉత్తర ప్రదేశ్ లోని ఈ నియోజకవర్గాలలో జయంత్ చౌదరి పార్టీ ఆర్ ఎల్ ది కి మంచి బలముంది. అందుకే మాజీ ప్రధానికి భారత రత్న ఇచ్చి, మనవడు జయంత్ చౌదరిని ఎన్ ది ఏ లో కలిపేసుకొన్నారు. కానీ రైతు సమస్యల పట్ల బిజేపి వ్యవహరిస్తున్న తీరు, రైతు ఉద్యమాన్ని అణచివేసి, కనీస మద్దతు ధర పో మౌనం వహించడం బిజేపికి ఎదురుదెబ్బ తగిలేలా ఉందని భావిస్తున్నారు.

# పంటనష్టానికి పరిహారం అందిస్తాం

## - ఈసీని కోరతాం: మంత్రి తుమ్మల



హైదరాబాద్(జనంసాక్షి):అకాల వర్షాలతో జరిగిన పంటనష్టానికి పరిహారం అందిస్తామని, దీనిపై ఈసీని అనుమతి కోరతామని మంత్రి తుమ్మల తెలిపారు. కాగా రాష్ట్రంలో తాజాగా కురిసిన అకాల వర్షం, వడగండ్ల వానలతో దెబ్బతిన్న పంటనష్టం వివరాలను వ్యవసాయశాఖ అధికారులు సేకరిస్తున్నారు. ఇప్పటికే పేర్కొన్న 2200 ఎకరాలకు అదనంగా, నిన్న కురిసిన అకాల వర్షాలతో మరో 920 ఎకరాల్లో పంట నష్టం సంభవించినట్లు అధికారులు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టానికి సంబంధించిన నివేదికలు అందిన వెంటనే రైతులకు పరిహార నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి తుమ్మల ఉద్ఘాటించారు.అతీనీజూ ఒనీబబ ఒబబవబబఎవనిబి ఆవబిజీతిశ్రీబ : రాష్ట్రంలో అకాల వర్షాలు రైతుల నడ్డీ విరుస్తున్నాయి. మొన్నటివరకు తగినంత నీరు లేక పంటలు ఎండిపోవడంతో నష్టపోయిన రైతు, తాజాగా పండిన పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలతో నష్టపోతున్నాడు. ఈనేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం పంట నష్టంపై దృష్టి సారించింది. అకాల వర్షాలతో నష్ట పోయిన రైతులను ఆదుకునేందుకు దెబ్బతిన్న పంట వివరాలను సేకరిస్తున్నారు. తాజాగా కురిసిన అకాల వర్షం, వడగండ్ల వానలతో దెబ్బతిన్న పంటనష్టం వివరాల సేకరణలో వ్యవసాయ శాఖ అధికారులు నిమగ్నమయ్యారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు మేరకు అధికారులు పంట నష్టం వివరాల సేకరణకు ఉపక్రమించారు. ఇప్పటికే పేర్కొన్న 2200 ఎకరాలకు అదనంగా, నిన్న కురిసిన అకాల వర్షాలకు ఇంకొక 920 ఎకరాల్లో పంట నష్టం సంభవించినట్లు అధికారులు మంత్రితో పేర్కొన్నారు. రంగారెడ్డి, జనగామ, నిర్మల్ జిల్లాలలో కొత్తగా పంట నష్టం నమోదైనట్లు, అధికారులు మంత్రికి తెలియజేశారు. ఇప్పటికే మార్చి నెలలో కురిసిన వడగండ్ల వానలకు పంట నష్ట పరిహారం విడుదల చేసేందుకు ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆమోదం కోసంకు విజ్ఞప్తి చేసిన సంగతి విదితమే. దానికి సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల దృష్ట్యా, ఎన్నికల సంఘాన్ని మరోసారి సంప్రదించి నిధుల విడుదలకు అనుమతులు పొందేలా విజ్ఞప్తి చేయమని సూచించింది. వాటితోపాటే ఇప్పుడు జరిగిన నష్టాన్ని కూడా తొందరగా మదింపు చేసి, నివేదిక సమర్పించాలని మంత్రి తుమ్మల అధికారులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టానికి సంబంధించిన నివేదికలు అందిన వెంటనే రైతులకు పరిహార నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఉద్ఘాటించారు. అంతేకాకుండా వరి పంట కోతలు ఊపందుకున్న నేపథ్యంలో వచ్చే రెండు, మూడు వారాల పాటు అన్నదాతలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఇలాంటి అకాల వర్షాలు సంభవించే సందర్భంలో పంట నష్టం తగ్గించే విధంగా ముందుగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కర్షకులకు సూచించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వానాకాలం ముందు సరఫరా చేసే పచ్చి రొట్ట విత్తనాల సేకరణ కోసం టెండర్ల ప్రక్రియను నిర్వహించుటకు అనుమతి ఇచ్చినందుకు గానూ, రాష్ట్ర ఎన్నికల సంఘానికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే కడియంకి షాక్ ఇచ్చిన కడియం యువసేన కార్యకర్తలు

**వేలేర్ ఏప్రిల్ 21 ప్రజా మంటలు**



వేలేరు మండల బి.ఆర్.ఎస్ పార్టీ యూత్ సభ్యుల అధ్వర్యంలో నిర్వయించిన విలేకర్ సమావేశంలో. స్టేషన్ ఘనపూర్ బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు కోసం కృషి చేసిన వేలేరు మండల కడియం యువసేన సభ్యులు ఎమ్మెల్యే కడియం శ్రీహరికి షాక్ ఇచ్చారు.కడియం యువసేన సభ్యులు మాట్లాడుతు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకటించిన రోజు నుండి వారు గెలిచే రోజు వరకు చాలా కష్టపడమని పనులు మానుకొని సొంత ఖర్చులతో కష్టపడి వారిని గెలిపిస్తే కడియం శ్రీహరి కార్యకర్తలను మోసం చేసి స్వలాభం కోసం పార్టీ మారారు. దమ్ము ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి ఎమ్మెల్యేగా పోటీచేయాలని సవాల్ చేశారు. వేలేరు మండల యువత కష్టపడి చేస్తేనే వేలేరు మండల నుండి వారికి గెలిచే మెజారిటీ వచ్చింది అని అన్నారు.వేలేరు మండల ప్రజల వలనే వారు గెలుపు రుచి చూశారు తిరిగి అదే వేలేరు మండల ప్రజల ద్వారానే ఓటమి రుచి చూస్తారు అని ,తాము మోసం చేసిన కడియం వెంట కాకుండా పార్టీ కోసం కష్టపడే కార్యకర్తల వేలేరు మండల ముద్దు బిడ్డ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారి వెంట ఉంటామి వారి ఆదేశాలమేరకు బి.ఆర్.ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్ గారి గెలుపుకు కృషి చేస్తామనరు.ఈ కార్యక్రమంలో సూత్రపు సంపత్ , బట్టు.ప్రమోద్,మారబోయిన రాజు,భూపతి ,రాచకొండ రాజు ,యూత్ సభ్యులు పాలుగొన్నారు.

# వైభవంగా వాల్మీకి ఆవాసం లో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**జగిత్యాల ఏప్రిల్ 21 (ప్రజా మంటలు) :**

సేవా భారతి ఆధ్వర్యంలోని జగిత్యాల వాల్మీకి ఆవాస నూతన భవనం లో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆదివారం ఉదయం 11 గంటలకు ఘనంగా నిర్వహించారు. గ్రామీణ నిరుపేద విద్యార్థులకు ఉచిత భోజన వసతి కల్పిస్తూ సంస్కారం తో కూడిన విద్యను అందిస్తున్న వాల్మీకి ఆవాసం లో ప్రతి సంవత్సరం విద్యా సంవత్సర ముగింపు సందర్భంగా విద్యార్థుల బంధువులు, పుర ప్రముఖులు తో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించడం ఆనవాయితీ ...అర్చకులు కంజర్ల వేణు మాధవాచారి, రామ కృష్ణ ల నిర్వహణలో సుమారు 200 మంది దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆవాస అధ్యక్షులు జిడిగే పురుషోత్తం మాట్లాడుతూ సమాజం లో కుల, వర్గ, ధనిక, బీద తారతమ్యం లేకుండా అందరూ సమానమనే సమరసత భావాన్ని పెంపొందించడానికి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహిస్తున్నామన్నారు. వ్రతం అనంతరం ప్రసాదం, సామూహిక భోజన కార్యక్రమం నిర్వహించారు.





హసనపర్తి మండలం ఎర్రగట్టు లో ఏర్పాటు చేసిన ఇన్స్పైర్ జూనియర్ కళాశాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న బిజేపి అధ్యక్షురాలు రావు పద్మ, బీజేవైఎమ్ అధ్యక్షులు తీగల భారత్ గౌడ్, శ్రీరామ్

# చిన్న హనుమాన్ జయంతికి కట్టుదిట్టమైన భద్రత

## -అదనపు ఎస్పీ వినోద్ కుమార్

**కొండగట్టు ఏప్రిల్ 21 (ప్రజా మంటలు) :**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టులో చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే మహెూత్సవలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని జిల్లా అదనపు ఎస్పీ తెలిపారు. హనుమాన్ జయంతి బందో బస్తుకు వచ్చిన పోలీసు అధికారులు సిబ్బందిని ఉద్దేశించి అదనపు ఎస్పీ మాట్లాడుతూ ..... చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఏదైనా సమస్య ఎదురైతే జిల్లా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని, భక్తులతో స్నేహపూర్వకంగా ఉండాలని అన్నారు.ఈ యొక్క బందోబస్తు ను సెక్టారులు గా విభజించడం జరిగింది అని తెలిపారు. అనంతరం ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్ , సి.ఐ లు రవి, రామ్ నరసింహారెడ్డి, ఆర్ ఐ వేణు, ఎస్ఐ లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మానవుని జీవితములో శ్రీ రాముని ప్రభావంపై ప్రవచనం

**జగిత్యాల ఏప్రిల్ 21 (ప్రజా మంటలు) :**



స్థానిక అభయాంజనేయ ఆలయములో నంబి వేణుగోపాలాచార్య చే మానవుని జీవితంలో శ్రీరాముడు అంశంపై ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు అనుగ్రహ భాషణం చేస్తూ, నంబి వేణుగోపాల ఆచార్య, సమకాలీన ప్రపంచంలో మానవీయ విలువలు తగ్గిపోతున్నాయని రామాయణాన్ని ఆదర్శంగా తీసుకుంటే మానవ జీవితం సుఖంగా కొనసాగుతుందని గుర్తు చేశారు .ఆదివారం స్థానిక అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మూడు రోజులపాటు మానవుని జీవితములో శ్రీ రాముడు అన్న అంశముపై ప్రవచన కార్యక్రమం సాయంత్రం కొనసాగింది. ఆదివారం తొలి రోజు కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లాస్య డ్యాన్స్ అకాడమీ చిన్నారులు లాస్య ప్రియ, శార్వాణీ, హన్సిక, శీతల్ తదితరుల చే హనుమాన్ చాలీసా పై నృత్య కార్యక్రమం కొనసాగింది. చిన్నారులు చేసిన ఈ నృత్యం ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది. లాస్య అకాడమీ శిక్షణ ఆచార్య గుండి యమున నృత్యరూపకాన్ని చిన్నారులచే ప్రదర్శింప చేశారు.



# పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో జీవన్ రెడ్డి పూజలు..

**నిజామాబాద్ ఏప్రిల్ 21 (ప్రజా మంటలు) :**

నిజామాబాద్ పట్టణం లోని దుబ్బ లోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అర్చకులు జీవన్ రెడ్డి నీ శాలువాతో సన్మానించి, ఆశీర్వచనాలు అందజేశారు.

# తెలంగాణ స్టేట్ విశ్వబ్రాహ్మణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా టీవీ సూర్యం

**జగిత్యాల ఏప్రిల్ 21 (ప్రజా మంటలు) :**



తెలంగాణ స్టేట్ విశ్వ బ్రాహ్మణ జర్నలిస్ట్ అసో సియేషన్ జగిత్యాల జిల్లా శాఖకు జిల్లా కేంద్రంలోని శ్రీ పోతులూరి వీం బ్రహ్మేంద్ర స్వామి ఆలయం ఆవరణలో ఆదివారం జిల్లా శాఖ సమావేశంలో జిల్లా అధ్యక్షు లుగా ఏ సూర్యనారాయణ (టీవీ సూర్యం), ప్రధాన కార్యదర్శిగా మండలోజు అక్షర ప్రసాద్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన టీవీ సూర్యం మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని విశ్వబ్రాహ్మణ జర్నలిస్టుల సంఘ అభివృద్ధి కొరకు సంక్షేమానికి పాటుపడుతాని అన్నారు. ఈ కార్యక్రమానికి టీయూడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ మెంబర్ రాగుల గోపాల చారితో పాటు జగిత్యాల జిల్లాలోని వివిధ మండలాల విశ్వబ్రాహ్మణ పాత్రికేయులు హాజరయ్యారు.

# గురుకులం ఫలితాల్లో శ్రీ సాయి జీనియస్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 21 (ప్రజా మంటలు) :**

ఈ సంవత్సరం ఫిబ్రవరి 11 నాడు నిర్వహించిన గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలోని శ్రీ సాయి జీనియస్ కాన్వెంట్స్ విద్యార్థుల అద్భుత ప్రతిభ కనపరచి, వివిధ గురుకుల పాఠశాలలకు 18 మంది విద్యార్థులు ఎంపిక అవ్వడానికి కారణం అయిన అధ్యాపకులను, కృషిచేసిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బాలుర మరియు బాలికల గురుకులంలో కంఠం శశాంక్. సాదాల మధుశ్రీ . బుక్య వర్షిత్. పుప్పాల సాసింద్ర. సాదుల దీక్షిత. బైరి భువన. ముదావత్ లౌకిక. మునుగురి నిర్విఘ్న. జరుపుల నవ్య. దోతు రిషిత్. వడ్డేపల్లి రిషిక. తేలు నరేంద్ర. సాదాల హిమశ్రీ. కంఠం లేఖన. రాడే సాన్విక. నిత్యశ్రీ. సీట్లు సాధించారు. విద్యార్థులు ప్రతి సంవత్సరం వివిధ గురుకుల పాఠశాలలకు విద్యార్థుల అర్హత సాధించేలా కృషి చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయ బృందం పాఠశాల యాజమాన్యం మరి ఎంపికైన విద్యార్థులను డబ్బా గ్రామ ప్రజలు అభినందించారు.



# ఘనంగా మంత్రి పొన్నం పెళ్లి రోజు వేడుకలు

## కాంగ్రెస్ కార్యకర్తల శుభాకాంక్షలు

## కేక్ కట్ చేసి స్వీట్లు పంచిన అభిమానులు


**చిగురుమామిడి ఏప్రిల్ 21 (ప్రజా మంటలు) :**



హుస్నాబాద్ శాసనసభ్యులు మరియు రాష్ట్ర రవాణా, బిసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్–మంజుల ల పెళ్లి రోజును పురస్కరించుకొని ఆదివారం చిగురుమామిడి మండల కేంద్రంలో పెళ్లి రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై, జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ తో కలిసి కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ మాట్లాడుతూ కుల, మత, ప్రాంతం, చిన్న వారి నుండి పెద్ద వారి వరకు వాళ్ళని గౌరవించడమే కాకుండా చాలా ఆప్యాయతగా పలకరించే మంచి మనసున్న ఈ పుణ్య దంపతులు ఇరువురు భగవంతుని ఆశీసులతో కలకాలం నిండునూరేళ్లు, ఆయురారోగ్యాలతోఉండాలని, భగవంతుని ఆశిష్శులతో ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాల ని కోరుకుంటు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో పోటు మల్లారెడ్డి, దోమ శ్రీనివాస్ రెడ్డి, బుర్ర శ్రీనివాస్, బెజ్జంకి అంజయ్య, కవ్వంపల్లి సంజీవ్, జిల్లెల్ల రమేష్,పోతర్ల శివాంజనేయులు, గూళ్ళ రాజు, చౌదరి మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో యాక్సిడెంట్

## - హుజురాబాద్ విద్యార్థి మృతి



**జమ్మికుంట ఏప్రిల్ 21(ప్రజా మంటలు) :** హుజురాబాద్ కు చెందిన ప్రముఖ వైద్యుడు. డాక్టర్ నవీన్ స్వాతిల కుమారుడు ముక్కా నివేష్(20), అమెరికాలోని అరిజోనా రాష్ట్రం ఫినిక్స్ ప్రాంతంలో జరిగిన కారు ప్రమాదంలో మరణించాడు. కళాశాలకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో, వెనుక నుండి మరొక కారు బలంగా ఢీకొనడంతో కారులో. ప్రయాణిస్తున్న ముక్కా నివేష్ తో పాటు సహ విద్యార్థి గౌతం అనే విద్యార్థి కూడా మృతి చెందినట్లు తెలుస్తుంది. జరిగిన సంఘటనపై అరిజోనా పోలీసులు.సమాచారం అందించడంతో. హుజరాబాద్ కు చెందిన ముక్కాకుటుంభ సభ్యలు, డాక్టర్లు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మృతుని శవాన్ని ఇక్కడకు తీసుక రావడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సంఘటనపై అరిజోనా పోలీసులు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జగిత్యాల 45వ వార్డులో జీవన్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ ప్రచారం



**జగిత్యాల ఏప్రిల్ 21(ప్రజా మంటలు) :** వార్డు ప్రజల్లో జీవన్ అన్న గెలుపు కోసం మంచి స్పందన లభించిందని, ఈ ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటింటా జనం జీవన రెడ్డి గెలుపును కోరుకొంటు న్నారని కాంగ్రెస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే ఆరు సంవత్సరాలుగా కొత్త కోపన్ కోసం ఆన్లైన్ మూసివేసారని బీడి పెన్షన్ లు ఆపారని, కొత్త కూపన్ కు అవకాశం ఇచ్చి బీడి పెన్షన్లు ఎదవిధిగా కొనసాగించాలని ప్రజలు కోరారని తెలిపారు. వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలు ఆరు గ్యారంటీలు నెరవేర్చారని, రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో ఇంకా ఎన్నో ఎన్నెన్నో పథకాలు గాని పనులు చేసి తీరుతారని అన్నారు. ఈసారి ఎంపీగా జీవనన్నను గెలిపిస్తే జగిత్యాల పట్టణం నుండి తిరుపతి వరకు రైల్వే లైన్ తెప్పిస్తారని తను హామీ ఇచ్చారని ఈ సందర్భంగా తెలియజేశారు. అదే విధంగా జగిత్యాల పట్టణంలో పాస్పోర్ట్ ఆఫీసు కూడా వస్తుందని తెలిపారు. ఈ పీ ఎఫ్ ప్రత్యేక ఆఫీస్, బీడి కార్మికుల కోసం ఏర్పాటు చేస్తారని తెలిపారు. జీవన్ అన్న ఇచ్చిన హామీలు నెరవేర్చారు అదే విధంగా రాబోయే కాలంలో ప్రజలకు అందు బాటులో ఉండి ప్రజల సమస్యలు తీరుస్తూ ప్రజల మనిషిగా ఉంటాడని తెలిపారు.

# బట్టర్ మిల్క్, దుస్తులు పంపిణి




**సికింద్రాబాద్ ఏప్రిల్ 21 (ప్రజా మంటలు)** మండుతున్న వేసవిలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్న ఆర్ టి సి డ్రైవర్లు, కండెక్టర్లు, , పాదచారులు, వాహనదారులకు, బట్టర్ మిల్క్, బిస్కెట్స్ అందించి, రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులకు దుస్తులు, బట్టర్ మిల్క్ , బిస్కెట్ ప్యాకెట్స్ అందించాము. ఈ కార్యక్రమములో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సభ్యులు శుభం మొదలగు వారు పాల్గొన్నారు.



## రోటరీ ఆద్వర్యంలో కంటి చికిత్సలు

**జగిత్యాల ఏప్రిల్ 21 (ప్రజా మంటలు) :** పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 20 మంది పేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేశారు. వారికి ఉచిత కళ్ళ అద్దాలు,మందులు పంపిణీ చేశారు., ఈ కార్యక్రమంలో డా.విజయ్, మాజీ సర్పంచ్ రమణ రావు, తిరుపతి గౌడ్, ఆసుపత్రి సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖిలు చేయనున్నజీవన్ రెడ్డి



**జగిత్యాల ఏప్రిల్ 21 (ప్రజామంటలు) :** సోమవారం ఉదయం 10 గంటలకు నిజామాబాద్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ టి జీవన రెడ్డి నానినేషన్ వేస్తున్నట్లు నాయకులు ఒక ప్రకటనలో వెల్లడించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కార్మిక, కర్షక సంఘాల నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని పార్టీ శ్రేణులు కోరారు. జీవన్ రెడ్డికి మద్దతుగా నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని వివిధ నియోజక వర్గాల నుండి పెద్ద సంఖ్యలో రైతు ప్రతినిధులు, గల్ఫ్ కార్మిక సంఘాల ప్రతినిధులు నిజామాబాద్ తరలివెళ్లేందుకు సన్నద్ధమవుతున్నారు.

# ఉగాది పురస్కార అవార్డు గ్రహీత బానుక మహేష్ కు అభినందనలు..



**జగిత్యాల ఏప్రిల్ 21 ప్రజామంటలు:** అద్వైత ఆర్ట్స్ అకాడమీ అధినేత సిని జానపద గాయకులు ప్రణయ్ కుమార్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు – శాస్త్రీయ నృత్యోత్సవాలు ఉగాది పురస్కార గ్రహీత జగిత్యాలకు చెందిన బానుక మహేష్ (వంజరి) కు హైదరాబాదులో జానపద గాయకుడిగా ఉగాది పురస్కార అవార్డు గ్రహీతగా దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా, మరియు టీవీ సీరియల్ నటులు లోహిత్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. గత 15 సంవత్సరాల క్రితం సింగాపూర్ ,మలేషియా లాంటి దేశాలలో ఎన్నో జానపద ప్రదర్శనలిచ్చి గాయకుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. బానుక మహేష్ కు తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం తరపున తెలంగాణ వంజరి సంఘం జాయింట్ సెక్రెటరీ ఆరె శంకర్ అభినందనలు తెలియజేశారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన

# బి ఆర్ ఎస్ నాయకులు



**ఎల్కతుర్తి ఏప్రిల్ 21(ప్రజా మంటలు) :** ఎల్కతుర్తి మండలం బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దామెర గ్రామానికి చెందిన సాతూరి శంకర్ తండ్రి సాతూరి ఐలయ్య అనారోగ్యంతో మరణించగా, విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది ఈ సందర్భంలో ఎల్కతుర్తి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్. సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ వైస్ ఎంపీపీ తంగేడ నగేష్ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగేడ మహేందర్ రాష్ట్ర నాయకులు గోల్లే మహేందర్ గుండ ప్రతాప్ రెడ్డి ఎల్కతుర్తి మండల సోషల్ మీడియా అధ్యక్షులు గుండేటి సతీష్ వేముల వెంకన్న సాతురి చంద్రమౌళి వెంకటేష్ యాదవ్ రవీందర్ రెడ్డి ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు జంగం రాజు సాతురి వెంకన్న ఎం కే యాదవ్ శ్రీనివాస్ తదితరులు పరామర్శించారు.

# తడిసిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం

## - రైతులు అధైర్య పడొద్దు

## -జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**ఎల్కతుర్తి ఏప్రిల్ 21 (ప్రజా మంటలు) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలో యాసంగి 2023-24 పంట కాలముకు సంబంధించిన వారి ధాన్యం కొనుగోళ్ళపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ శ్రీమతి. సిక్తా పట్నాయక్ సమీక్ష నిర్వహించారు. నిన్న అకస్మాత్తుగా కురిసిన వర్షం కారణంగా పలు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడిసిందని, వార్త వచ్చిన విషయంలో రైతులు అధైర్య పడొద్దని ప్రతి గింజను కొనుగోలు చేస్తామని తెలిపారు.ఇప్పటి వరకు జిల్లాలో అన్ని 150 కొనుగోలు కేంద్రాలు తెరవబడి, 52 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభం అయ్యాయి. ఇప్పటివరకు, 3653.720 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 686 రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగింది.అన్ని కేంద్రాలలో సరిపడు టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, అకాల వర్షాల దృష్ట్యా ఇంకా అవసరమగు చోట్ల టార్పాలిన్ కవర్లు సమకూర్చాలని మార్కెటింగ్ శాఖను ఆదేశించారు.ధాన్యం కొనుగోళ్లలో ఎటువంటి జాప్యం లేకుండా కొనుగోళ్ళు జరిపి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని, నాన్యత ప్రమాణాలకి లోబడి వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, 100 శాతం ట్యాబు ఎంట్రీ పూర్తీ చేయాలనీ డి ఆర్ డి ఓ, డి సి ఓ, లను, క్షేత్ర స్థాయిలో అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలలో కొనుగోలను పర్యవేక్షించాలని ఆదేశించారు.రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ఎటువంటి జాప్యం లేకుండా వేగంగా జరగాలని, ఒక వేళ ఎక్కడైనా ఆకాల వర్షాలకు ధాన్యము తడిసినట్లైతే అట్టి ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని పౌరసరఫరాల శాఖా అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లు ధాన్యంలో ఎటువంటి కోతలు పెట్టరాదని ఆదేశించారు.వార్తాపత్రికలలో వచ్చిన కేంద్రాలను అడిషనల్ కలెక్టర్, హనుమకొండ ఈ రోజు సందర్శించడం జరిగింది నిన్న కురిసిన వర్షానికి ఎ కొనుగోలు కేంద్రంలో కుడా ఏలాంటి ధాన్యము తడవలేదు ఏలాంటి నష్టము కూడా జరగలేదు. రైతులకు సరిపడ టార్పాలిన్ కవర్లు తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. అలాగే శనివారం రోజున కమలాపూర్ మార్కెట్ యార్డులో 1100 బ్యాగులను, ఎల్కతుర్తి మార్కెట్ యార్డులో 711 బ్యాగులను, ధర్మసాగర్ కేంద్రాలు నుండి 1143 బ్యాగులను ఐకెపి ఉప్పల్ కొనుగోలు కేంద్రం నుండి 520 డి సి ఎస్ ఓ, డి ఎం సి ఎస్ సి, డి ఆర్ డి ఓ, డి సి ఓ, రెవెన్యూ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తూ యుద్ధ ప్రాదిపదికన రైస్ మిల్లులకు పంపి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడడం జరిగింది. రైతులు అధైర్య పడొద్దని, కొనుగోలు కేంద్రంలో ప్రతి గింజను కొనుగోలు చేస్తామని, రైతులు దళారుల వద్ద మోసపోకుండా కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని తెలిపారు.

# అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## తెలంగాణ రైతు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి



**హైదరాబాద్ ఏప్రిల్ 21 (ప్రజా మంటలు) :** రాష్ట్ర వ్యాప్తంగా ఈదురు గాలులతో పాటు అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదు కోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భారీ ఈదురు గాలులు, అకాల వర్షాల కారణంగా మామిడి, నువ్వు,వరి,మొక్కజొన్న, కూరగాయలు, తదితర పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయనీ, వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు చేతికొచ్చే దశలో దెబ్బ తినడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారనీ శేర్ నర్సారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో జరిగిన పంట నష్టాన్ని అధి కార యంత్రాంగం వెంటనే క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే జరిపి పంట నష్టాన్ని అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను అందజేసి రైతులకు తగు నష్ట పరిహారం అందేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ధరిత్రి దినోత్సవం పై అంతర్జాల సదస్సు




**జగిత్యాల ఏప్రిల్ 21 ( ప్రజా మంటలు) :** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాలలో వృక్ష శాస్త్ర విభాగం గ్రీన్ ఆడిట్ సెల్, జాతీయ సేవా పథకం. ఆధ్వర్యంలో, ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల లక్షెట్టిపేట విద్యా విభాగము మరియు వృక్షశాస్త్ర విభాగము సమన్వయంతో ఏర్పాటు చేసిన వర్చువల్ సెమినార్ లో అస్సాం కు చెందిన తేజ్పూర్ యూనివర్సిటీ జీవ సాంకేతిక శాస్త్ర మరియు అనుజీవ శాస్త్ర విభాగపు ప్రొఫెసర్ సూర్య ప్రకాష్ జి పొన్నం విస్తృతోపాన్యాసం చేస్తూ 2024 ఏప్రిల్ 22 ధరిత్రి దినోత్సవం పురస్కరించుకొని ప్లానెట్ వర్సెస్ ప్లాస్టిక్ అనే థీమ్ గురించి వివరించారు. ప్రకృతి విపత్తులు వచ్చిన తర్వాత ఏ విధంగా మానవ సంక్షేమం కోసం ప్రభుత్వాలు, వివిధ విభాగాలు ఎలాంటి చర్యలు తీసు కోవాలని, ప్రకృతి విపత్తులు రాకుండా ఈ భూమిని కాపాడుకోవాలని, చాలా వేగంగా అభివృద్ధి చెందు తున్న నగరాలు, పట్టణాలు వలన, మానవ చర్యల వలన కాలుష్యం పెరిగిపోతుందని, అడవులు తరిగి పోతున్నాయని, ప్రకృతి వనరులను కాపాడుకొని, భవిష్య తరాలకు సుస్థిరమైన పర్యావరణాన్ని అందిం చాలని ప్రభుత్వాలు సరైన దిశగా చట్టాలను అమలు చేయాలని కోరారు. వాలంటరీ విభాగాలు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఈ భూమిపై ఉన్న ప్రకృతి వనరులను, నీరు, గాలి, మట్టి వాటిని పరిరక్షించు కొని ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని, ఆరోగ్యవంత మైన పంటలను, ఆరోగ్యవంతమైన ఆహారాన్ని అందు కున్నట్లయితే రానున్న తరాలు బాగుపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షులుగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, డాక్టర్ యాంసాని సత్యనారాయణ వ్యవహరించగా, ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల లక్షెట్టిపేట ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజ, పాల్గొని భూమిపై ఉపరితల జలాలను, భూమి లోపల భూగర్భ జలాలను కాపాడుకోవాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైనంతవరకు నిరోధించా లని, సింగిల్ యూస్ ప్లాస్టిక్కు నిషేధించాలని, ఒకవేళ ప్లాస్టి క్కు వాడినట్లయితే తిరిగి వినియోగం అయ్యే ప్లాస్టిక్ ను మాత్రమే వాడాలని సూచించారు. ఈ అంతర్జాల జాతీయ సెమినార్కు కన్వీనర్గా డాక్టర్ పడాల తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్, వృక్షశాస్త్ర విభాగము జగిత్యాల మరియు కోఆర్డినేటర్, ఇంట ిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం, విద్యా విభాగము ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల, లక్షెట్టిపేట్ వ్యవహరించారు. కార్యక్ర మ కో కన్వీనర్ గా డాక్టర్ కే కిరణ్ మై, అసిస్టెంట్ ప్రొఫెసర్, జంత శాస్త్ర విభాగము మరియు కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ వ్యవహరించారు. డాక్టర్ ఏ జ్యోతి లక్ష్మి అసోసియేట్ ప్రొఫెసర్, జంత శాస్త్ర విభాగాధి పతి, గ్రీన్ ఆడిట్ సెల్ కన్వీనర్. డాక్టర్ జి చంద్రయ్య, వృక్ష శాస్త్ర భాగాధిపతి. శ్రీమతి పి సవిత, వృక్షశాస్త్ర విభాగాధిపతి ఈ కార్యక్రమానికి సహ అధ్యక్షులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో వివిధ విశ్వవిద్యాల యాలకు చెందిన సహాయ ఆచార్యులు, ఆచార్యులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, లెక్చరర్లు, డిగ్రీ కళాశాల అధ్యాపకులు దాదాపు 350 మంది పాల్గొని, ఈనాటి కీనోట్ స్పీకర్ ప్రొఫెసర్ సూర్యప్రకాశ్ జి పొన్నం తో విస్తృతంగా చర్చించారు. అనుమానాలు నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ అధ్యాపకులు ఓడేటి వినయ్ కుమార్, కుమారి జాడి ఇందు, కుమారి అపూర్వ మరియు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## కొలువాయి సీతారామచంద్రస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న డా. బోగ శ్రావణి



**బీర్పూర్ ఏప్రిల్ 21 (ప్రజా మంటలు) :** కొల్వాయి గ్రామంలో శ్రీ సీతారామ చంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా.బోగ శ్రావణి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీర్పూర్ జడ్పిటిసి పాత పద్మా రమేష్, బీర్పూర్ మండల అధ్యక్షులు ఆడెపు నర్సయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల మార్కండేయ, బద్దెల గంగరాజం, బూత్ అధ్యక్షులు పెండ్యాల ప్రదీప్, గోస్కుల రాకేష్,ప్రేంసాగర్, నాగరాజు, ఉదయ్,శ్రీకాంత మరియు గ్రామ యూత్ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భువనగిరి కోట.. కాంగ్రెస్ కంచుకోట

ఇచ్చారు. కానీ, 30లక్షల మంది యువతను పట్టించుకోలేదు. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాలను జిరాక్స్ సెంటర్లలో అమ్మి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అవమానించిన మోదీకి.. ఈ రాష్ట్రంలో ఓట్లు అడిగే హక్కు ఉందా? ఆంధ్రాలో కాంగ్రెస్‌కు నష్టమని తెలిసి కూడా సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఐదు గ్యారంటీలు అమలు చేసింది. వచ్చే పంటలో వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తాం" అని సీఎం హామీ ఇచ్చారు. ర్యాలీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రైల్వే వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారు

- రాహుల్ గాంధీ ఆగ్రహం

విక్రయించేందుకు ఒక సాకు చూపుతుంది అని గాంధీ ఆరోపించారు. సామాన్యులు సౌకర?యవంతమైన రవాణా కావాలంటే రైల్వేలను నాశనం చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిందేనని రాహుల్ గాంధీ పిలుపు నిచ్చారు.

# నాలుగేళ్ల డిగ్రీతో ఇకపై నేరుగా పీహెచ్‌డీ

## - యూజీసీ కీలక నిర్ణయం




దిల్లీ (ప్రజా మంటలు): పీహెచ్‌డీకి సంబంధించి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కీలక నిర్ణయం ప్రకటించింది. యూజీసీ నెట్ (జూన్) సెషన్ పరీక్షలో కొత్త విధానాన్ని అమలు చేస్తున్నట్లు యూజీసీ ఛైర్మన్ జగదీశ్ కుమార్ తెలిపారు. నాలుగేళ్ల పాటు అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ ఉన్న విద్యార్థులు ఇప్పుడు నేరుగా యూజీసీ నెట్ పరీక్ష రాసేందుకు అర్హులని, తద్వారా వారు పీహెచ్‌డీ చేయవచ్చన్నారు. అయితే, జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ (ఏఫ్‌ఈ) ఉన్నా, లేకపోయినా పీహెచ్‌డీ అభ్యసించేందుకు నాలుగేళ్ల డిగ్రీలో కనీసం 75 శాతం మార్కులు లేదా తత్సమాన గ్రేడ్‌లు ఉంటే చాలని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటివరకు మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసి 55శాతం మార్కులు ఉన్న అభ్యర్థులను మాత్రమే నెట్‌కు అర్హులుగా పరిగణించేవారు.

# రాహుల్ గాంధీకి స్వల్ప అస్వస్థత..

## - ఇండియా కూటమి ర్యాలీకి దూరం

దిల్లీ (ప్రజా మంటలు): నేడు రాంచీలో విపక్ష ఇండియా కూటమి మెగా ర్యాలీ నిర్వహించనుంది. దీనికి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరు కావడం లేదు. ఆయన స్వల్ప అనారోగ్యానికి గురికాడమే దీనికి కారణమని పార్టీ ఆదివారం వెల్లడించింది. "రాహుల్ గాంధీ ఈరోజు సతనా, రాంచీలోని ఎన్నికల ప్రచారానికి పూర్తి స్థాయిలో సిద్ధమయ్యారు. కానీ, అకస్మాత్తుగా అనారోగ్యానికి గురయ్యారు. దీంతో దిల్లీ నుంచి బయటకు వెళ్లే స్థితిలో లేరు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సతనాలో జరగనున్న సభకు హాజరై ప్రసంగిస్తారు" అని జైరాం రమేశ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.రాంచీలో జరగనున్న ఇండియా కూటమి ర్యాలీకి పంజాబ్ సీఎం భగవంత్ మాన్, ఆర్జేడీ చీఫ్ లాలూ యాదవ్, దిల్లీ సీఎం కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్, ఝార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ సతీమణి కల్పనా సోరెన్ వంటి ప్రముఖులు హాజరుకానున్నారు. కేజ్రీవాల్, సోరెన్ అరెస్టుల నేపథ్యంలో ఈ కార్యక్రమానికి ప్రాధాన్యం సంతరించుకుంది.

# అధికార జీఆత్యాహంకార దారణితో యుద్ధ రంగంగా ప్రపంచం



విశ్వం యుద్ధాల మయం. ఈమాట వింటూనే భీతి కలుగుతోంది. చిన్న చిన్న దేశాలు సైతం చిగురుటాకులా వణికి పోతున్నాయి. రష్యా, ఉక్రైన్ తో మొదలైన యుద్ధం ఇంకా కొనసాగుతూనే ఉంది. దీనికి తోడు హమాసబ్, ఇజ్రాయెల్ పై దాడి చేయడం, ఇజ్రాయెల్ గాజ, రాఫా లలో దాడి చేయడం చూస్తున్నదే. మరో ప్రక్క సిరియాలోని ఇరాన్ కాన్సులేట్ పై ఇజ్రాయెల్ దాడి చేయడం, ఇరాన్, ఇజ్రాయెల్ పై దాడి చేయడం తెలిసిందే. అసలు మనం ఎటు పోతున్నమో తెలియడం లేదు. మరోప్రక్క ఉత్తర కొరియా క్షిపణుల, బాంబుల ప్రయోగం విశ్వాన్ని హడలెత్తిస్తున్నది. వీటిని చూసుకుని డ్రాగన్ దేశం భారత్ పై కవ్వింపు చర్యలు మొదలుపెట్టింది. అంటే అటు ఉత్తర కొరియా, ఇటు చైనా దేశాలు కూడ యుద్దానికి సిద్ధం అనే ఉన్నాయి. పాక్ లో ఆర్థిక పరిస్థితులు బాగా లేవు కనుక మిన్నకుండి పోయింది. లేకపోతే అది కూడ భారత్ పై తోక జాడిస్తూ ఉండేది. చైనా, భారత్ లోని అరుణాచల్ ప్రదేశ్ మాదే అనడం తో పాక్ కు ఎక్కడ లేని ఆనందం కలిగినట్లు ఉంది. అది ఇండో, చైనా యుద్ధం వస్తే చూడాలని కల గంటున్నది. యుద్ధం ఎప్పుడు భారత్ చేయదు. శాంతి, సాయోధ్యకే భారత్ స్థానం ఇస్తుంది. తొందర పడి నిర్ణయాలు తీసుకుంటే దేశ ప్రగతి కుంటు పడుతుంది. ఆ విషయం భారత్ కు తెలుసు. అందుకే భారత్ పై దాడి చేస్తే మాత్రం తీవ్ర పరిణామాలు ఉంటాయని గట్టిగా హెచ్చరిస్తుంది. ఆ హెచ్చరికకే పాక్ భయపడుతుంది. అందుకే భారత్ పై దాడికి సహసించదు. ఎటోచ్చి చైనా యే భీకరం చూపుతుంది. పరిస్థితులు అనువుగా లేక అది మిన్నకుండింది. లేకపోతే భారత్ పై దాడి చేయాల దాని కుతిత్స బుద్ధి. చైనా కు అమెరికాకు పడదు కనుక అమెరికా తప్పక భారత్ పక్షనా నిలబడుతుంది. అందుకనే చైనా మెత్తబడింది అనే అనుమానం కలుగుతోంది. ఒక వేళ అమెరికా, భారత్ పక్షనా నిలబడితే పాక్ పరిస్థితి అగమ్య గొచరంగా తయారవుతుంది. శత్రు దేశాలు ఎంత రెచ్చ గొట్టిన, కవ్వింపు చర్యలు చేపట్టిన భారత్ చాలా వరకు సంయమనమే పాటిస్తుంది. యుద్ధం చేయలేక కాదు. యుద్ధం వలన జరిగే నష్టం ఉహిస్తుంది.

మెదటి, రెండవ ప్రపంచ యుద్ధాలు ఎంతటి నష్టం కలిగించాయో భారత్ కు తెలుసు. ఇప్పుడు రష్యా, ఉక్రైన్, ఇజ్రాయెల్, ఇరాన్ మొదలగు దేశాలు యుద్ధ బాట పట్టాయి. యే దేశానికి నిబ్బరం లేదు. పాలకుల లక్ష్యం అదేనా, యుద్ధమే వాటికి ఇష్టమా! పౌరుల భద్రత, రక్షణ వాటికి పట్టదా! దేశ ప్రగతి గురించి ఆ దేశాలు ఆలోచించవా! అనే సందేహాలు కలుగుతాయి. ఇప్పటికే రష్యా, ఉక్రైన్, ఇరాన్, ఇజ్రాయెల్ మొదలగు దేశాల పౌరులు ఆ దేశాల పాలకులను మనసులోనే లేకపోతే బహిరంగంగా ఆడి పోసుకుంటూ ఉంటారు. ఇది ఆ దేశాలకు సిగ్గు చేటు. యుద్ధం కోసం ఉబలాట పడే దేశాలు ఎంత సేపు తమ సామర్థ్యం చూపించాలి అనే తలంపుతోనే ఉన్నట్లు కనపడుతోంది. దేశ సంక్షేమం గాలికే వదిలేశారు.ఇది చాలా ప్రమాద కరం. సమస్యలు యే దేశానికైనా సహజమే. వాటిని ఓర్పు, నేర్పు తో పరిష్కరించుకోవాలి. భారత్, పాక్ లోని కాశ్మీర్ ను ఎందుకు వశపరచుకోలేదు అంటే అదే కారణం. లేకపోతే ఇప్పటికీ కాశ్మీర్ విషయం లో భారత్, పాక్ యుద్ధం జరుగుతూ ఉండేది. ఎన్నో సార్లు పాక్, భారత్ తో దక్కి, మొక్కిలు తినింది. భారత్ తలచుకుంటే పాక్ ను 'ఉఫ్ 'మని ఉదేస్తుంది. కాని భారత్ సంయమనానికి, శాంతికి మారు పేరు. భారత్ ఎప్పుడు ప్రజల బాగోగులు, ప్రగతి, సంక్షేమం చూస్తుంది కాని యుద్ధాల వైపు కాదు. ఈ విశ్వమంతా భారత్ ను చూసి నేర్చుకోవాలి. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎప్పుడు చెప్పే మాట " ఇది యుద్ధలు చేసే యుగం "కాదు. దేశాలు స్నేహ భావం తో సహకారం తో మాసలుకోవాలి.

భారత మొదటి ప్రధాని నెహ్రు " సహకారమే మన ఊపిరి " అని చెప్పటం గమనార్హం. మనం చైనా చేతిలో దెబ్బ తిన్నా పంచ శీల సూత్రం గౌరవించాం. కాని చైనా పంచ శీల సూత్రాన్ని తుంగలో తొక్కి భారత్ తో యుద్ధానికి తలపడింది. ఇక్కడ గెలుపు, ఓటములు ముఖ్యం కాదు. చేసుకున్న ఒడంబడిక ముఖ్యం. అందుకే మనకు డ్రాగన్ ప్రమాదకరం. పాక్ ను లెక్క చేయం. అది ఊరికే మొరుగుతూ ఉంటుంది. ఎటోచ్చి చైనా యే ప్రమాద హేతువు. ఎన్ని అవాంతరాలు వచ్చినా భారత్ శాంతి, చర్చలకే ప్రాముఖ్యత ఇస్తుంది. ఇప్పుడు యుద్ధం చేస్తున్న దేశాలు కూడ బాంబుల దాడి, మాటల దాడి ఆపి శాంతి, మరియు చర్చలకు పిలుపు ఇవ్వాలి. దేశాల శిఖరాగ్ర సమావేశాలు లో పలు దేశాలు ఎన్నో ఒప్పందాలు చేసుకుంటాయి కాని యుద్ధం దేశాల ప్రగతికి అవరోధం అనే మాట చెప్పవు.

చిన్న దేశాల సమావేశం అయినా, పెద్ద దేశాల సమావేశం అయినా ముందు ఆయా నాయకుల అధినేతలు, వచ్చే ప్రతినిధులు చెప్పవలసింది "యుద్ధం ఏ దేశం కొరుకోకూడదు. విశ్వ శాంతి మన లక్ష్యం కావాలి " అనే. ఈ మాట మీద ప్రతి దేశం నిలబడుతుందని, ప్రస్తుతం జరుగుచున్న యుద్ధలు ఆగిపోతాయని, విశ్వశాంతి వర్ధిల్లుతుందని ఆశిద్దాం.

– కనుమ ఎల్లారెడ్డి, ఆస్టిన్, అమెరికా,
93915 23027.

# భూమి మీదున్న సూరీడు

# శ్రీకాంత్ బొల్లా



**కళ్లులేని వ్యక్తి వందల కోట్ల సామ్రాజ్యానికి అధిపతి - విద్యా వ్యవస్థపై పోరాడి గెలిచిన రియల్ హీరో**

**(శ్రీకాంత్ బొల్లా జీవితంపై బాలీవుడ్‌లో తెరకెక్కుతున్న శ్రీకాంత్ సినిమా ట్రైలర్ విడుదలైన సందర్భంగా)**

చీకటిని అసహ్యించుకోనేవారు కొందరు, చీకటిని చూసి భయపడేవారు ఇంకొందరు, చీకటిని చీల్చుకువెళ్ళేవారు మరికొందరు అలాంటి మూడవ రకంనకు చెందిన వాళ్ళను మూడక్షరాల పదంలో సూరీడు అంటారు. వైకల్యం శరీరాన్ని ఇబ్బంది పెడితే, ప్రతి చిన్నపనికీ మరొకరి సాయం అడగాల్సిరావడం మనసుని బాధిస్తుంది. శారీరకంగా మానసికంగా నిత్య పోరాటం చేస్తూనే తమ కాళ్ల మీద తాము నిలబడాలన్న ఆరాటంతో బయటకు వస్తే – బడీ వద్దంటే ఎక్కడికి వెళ్లాలో ఎలా వెల్లాలో గమ్యం ఎలా చేరుకోవాలో ఇలా ఎన్నో ప్రశ్నలు మనసుని ఉక్కిరి బిక్కిరి చేస్తూ జీవితం పై నిరాశ ఎదురొచ్చిన కష్టాలు కనపడని ఆంధుడు ఇంటా బయటా విధికి ఎదురీది, విజేతలుగా నిలిచి, నేటి యువతకు స్ఫూర్తినిస్తున్న వ్యక్తి వందల కోట్ల సామ్రాజ్యానికి అధిపతి, విద్యా వ్యవస్థపై పోరాడి గెలిచిన రియల్ హీరో, భూమి మీదున్న సూరీడు అతడే శ్రీకాంత్ బొల్లా.

### బాల్యం బాధలతోనే

మచిలీపట్నం జిల్లాలోని సీతారామపురం గ్రామం నకు చెందిన ఒక రైతుకుటుంబం లో 1992 జూలై 7 వ తేదీన శ్రీకాంత్ బొల్లా పుట్టినపుడు తల్లితండ్రులు సంతోషించలేదు. పైగా చాలా బాధ పడ్డారు. ఎందుకంటే అతను రెండు కనుగుడ్లు మూసుకుపోయి పుట్టాడు కాబట్టి. ఆ ఊరిజనం అయితే మరో అడుగు ముందుకేసి, ఆ పిల్లవాడిని ఎలా వదిలించుకోవాలో కూడా సలహాలు ఇచ్చారు. కానీ బొల్లా అమ్మ నాన్న అలా చేయలేదు. మేము బతికున్నంతవరకు వీడిని బాగా చూసుకొంటాం. మేము పోయాక దేవుడే చూసుకోవాలి అని ఊరివాళ్లతో అనేవారు.

### విద్యా వ్యవస్థపై పోరాడి గెలిచిన రియల్ హీరో

కళ్ళు కనపడకపోవడం తప్ప, బడిలో శ్రీకాంత్ అందరికంటే చురుకుగా వుండేవాడు. కానీ ఇంటర్ సైన్స్ గ్రూప్ లో నీవు అంధుడివి కాబట్టి సీటు ఇవ్వలేమని కాలేజీలు చెపితే శ్రీకాంత్ కోర్టుకెళ్ళి గెలిచి సీటు తెచ్చుకొన్నాడు. తోటి పిల్లల ఎగతాళి భరించలేక చదువు మానేసి రెండు ఏళ్ళు ఇంట్లోనే వుండిపోయాడు. మళ్ళీ హైదరాబాద్ లో ప్రత్యేక పాఠశాల లో చేరాడు. అక్కడకూడా పిల్లలు అవమానపెట్టారు. అందరూ తనను వదిలేసి వెళ్ళిపోతుంటే బాధ తట్టుకోలేక బడివదిలేసి పారిపోతుంటే ఒక్క ఉపాధ్యాయురాలు పట్టుకొని చెంపచెళ్ళుమనిపించింది. అదే అతని జీవితం లో మలుపు తిరిగింది. ఆ టీచర్ ఆడియో టేపుల్లో పాఠాలు వినిపించింది. ఇంటర్ లో ఎమ్.పి.సి. చదివి తొంబై ఎనిమిది శాతం సంపాదించగా ఎగతాళి చేసినవారు అందరూ అవాక్కయ్యారు.

### ఐఐటీ నన్ను వద్దనుకుంటే నాకు ఐఐటీ కూడా వద్దు

అంధత్వం కారణంగా అగ్రశ్రేణి భారతీయ విద్యా సంస్థ ఐఐటీ లచే ప్రవేశాన్ని తిరస్కరించబడిన తరువాత కళ్లులేవని ఐఐటీ వద్దంది నిరుత్సాహపడని శ్రీకాంత్ బొల్లా ఐఐటీ నన్ను వద్దనుకుంటే నాకు ఐఐటీ కూడా వద్దు అని అమెరికా లోని విశ్వవిద్యాలయం లకు ప్రవేశానికి పరీక్ష వ్రాస్తే ప్రఖ్యాత స్టాన్ ఫర్డ్ విశ్వవిద్యాలయం, మరో రెండు విశ్వవిద్యాలయంలు అడ్మిషన్ ఇవ్వడానికి ముందుకొచ్చాయి. శ్రీకాంత్ హెూవార్డ్ మసాచుసెట్స్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అమెరికా లో చేరాడు. అక్కడ బ్రైన్ కాగ్నిటివ్ సైన్స్ లో చేరిన తొలి అంధుడిగా రికార్డు పొందాడు. అతని ప్రతిభ చూసి, చదువు పూర్తి అయ్యాక నాలుగు అమెరికన్ కంపెనీ లు తమ దగ్గర ఉద్యోగం చేయమని అడిగితే శ్రీకాంత్ సున్నితంగా లేదు అని చెప్పాడు. భారతదేశం చేరుకొని తనతోటి నిరుపేద, దివ్యాంగ భారతీయులకు సహాయపడే భాగ్యాన్ని నాకు ఇవ్వు అని అతను భగవంతుడిని ప్రతి రాత్రీ ప్రార్థించేవాడు. ఆ ప్రార్థనలు ఫలించాయి.

ప్రపంచం అంతా నువ్వు ఏమీ చేయలేవు అని చెబితే, ప్రపంచం వైపు తిరిగి చూసి నేను ఏదైనా చేయగలను అని నిరూపించిన వ్యక్తే బొల్లా

హైదరాబాద్ కు 2012లో తిరిగి వచ్చిన శ్రీకాంత్ బొల్లాంట్ ఇండస్ట్రీస్ రతన్ టాటా సహకారంతో నెలకొల్పి వికలాంగులకు ఉపాధిని అందిస్తున్నారు. అంధుడైన శ్రీకాంత్ బొల్లా చిన్నప్పటి నుంచి ఎన్నో అడ్డంకులను ఎదుర్కొని, దాదాపు రూ.500 కోట్ల విలువైన కంపెనీని సృష్టించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ యంగ్ గ్లోబల్ లీడర్స్ 2021 జాబితాలో బోల్లా పేరు కూడా ఉంది. ప్రస్తుతం బొల్లాంట్‌కు నాలుగు ఉత్పత్తి ప్లాంట్లు ఉన్నాయి, ఒక్కొక్కటి హుబ్లీ (కర్ణాటక) మరియు నిజామాబాద్ (తెలంగాణ), మరియు రెండు హైదరాబాద్ (తెలంగాణ). బొల్లాంట్ ఇండస్ట్రీస్ లో సుమారు 300 మంది దివ్యాంగులు ఉద్యోగాలు చేస్తున్నారు. బొల్లా 3000 మంది విద్యార్థులను చదివిస్తున్నాడు.

### నీకంటూ ఓ రోజు..... ఆత్మ విశ్వాసం కోల్పోవద్దు

పుట్టుకతో వికలాంగులైన వారికి ప్రత్యేకమైన శక్తులుంటాయనే విషయమూ నిరూపించిన వారెందరో, చూపులేనివారు ఒక మారు విన్న స్వరాన్ని మరోమారువినగానే ఆవ్యక్తిని గుర్తిస్తారు. ఒక మారు స్పర్శ తగిలిన వారినీ రెండోమారు గుర్తించగలుగుతారు. వారికి గ్రహణ శక్తీ అధికంగానే ఉంటుంది. వికలాంగులు మానసికంగా ఆధైర్య పడకుండా ఆత్మస్థైర్యంతో అన్ని రంగాల్లో ముందుకు దూసు కెళుతున్నారు. ఈరోజు కష్టంగా ఉండొచ్చు, రేపు ఇంకా కష్టంగా ఉండొచ్చు, కానీ నీ దంటూ ఓ రోజు మాత్రం ఖచ్చితంగా ఉంటుంది, కొంచం ఓపికగా భరించు, నీ ఆత్మ విశ్వాసం ఎప్పుడు కోల్పోవద్దు. దివ్యాంగులకు చెయూత నిద్దాం....వారికి గౌరవాన్ని అందిద్దాం, ఆదరిద్దాం, వారిలో దాగి ఉన్న అద్భుత శక్తులు ప్రపంచానికి తెలిసేలా చేద్దాం.

– డా.అట్ల శ్రీనివాస్ రెడ్డి,
స్పెషల్ ఎడ్యుకేటర్
రిహాబిలిటేషన్ సైకాలజిస్ట్
ఫ్యామిలీ కౌన్సెలర్
9703935321



EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com

# రాజ్యాంగం మారిస్తే బీజేపీ ఖేల్ ఖతం

## - మోదీ,ఈడీ భయపడేది లేదు
## - ఇండియా కూటమి నేతల పునరుద్ఘాటణ
## - బీజేపీకి వ్యతిరేకంగా రాంచీలో మెగా ర్యాలీ

రాంచీ (ప్రజామంటలు):
కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ కూటమి పోరాడుతోందని ఇండియా కూటమి నేతలు పునరుద్ఘాటించారు. ఝార్ఖండ్‌లోని రాంచీలో జరిగిన ఇండియా మెగా ర్యాలీలో పాల్గొన్న నేతలు, నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అక్రమంగా తమ నేతలను అరెస్టు చేశారని కూటమిని భయపెట్టాలని ఎవరూ ఎంత ప్రయత్నించినా, తాము భయపడమని స్పష్టం చేశారు. తమ కూటమి శక్తి బలంగా ఉందని, ప్రధాని నరేంద్ర మోదీ అయినా, బీజేపీకు చెందిన ఎవరైనా తమ కూటమిని విచ్ఛిన్నం చేయలేరన్నారు బీజేపీకి వ్యతిరేకంగా ఇండియా కూటమి ఝార్ఖండ్‌లోని రాంచీలో మెగా ర్యాలీ నిర్వహించింది. ఉలుగులన్ న్యాయ్ మహార్యాలీ పేరుతో ఝార్ఖండ్ ముక్తి మోర్చా-ఏఓఓ ఆధ్వర్యంలో దీన్ని నిర్వహించారు. తమ నేతలను అక్రమంగా అరెస్టు చేశారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే ఆరోపించారు. ఝార్ఖండ్‌లో ఇండియా కూటమి బయటకు వచ్చేందుకు ఒప్పుకోనందుకే హేమంత్ సోరెన్‌ను అరెస్టు చేశారని మండిపడ్డారు. తమ కూటమి విచ్ఛిన్నం చేయడానికి ఎవరూ ఎంత ప్రయత్నించినా విడగొట్టలేరన్నారు."సార్వత్రిక ఎన్నికల్లో 500, 400 సీట్లు గెలుస్తామని బీజేపీ నేతలు చెబుతూనే ఉన్నారు. కానీ ఈసారి కూటమి 'శక్తి' ఎంత బలంగా ఉందంటే అది ప్రధాని మోదీ అయినా, బీజేపీకి చెందిన ఎవరైనా విపక్ష కూటమి శక్తిని విచ్ఛిన్నం చేయలేరు. మేం అంత బలంగా ఉన్నాం. మమ్మల్ని భయపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. హేమంత్ సోరెన్‌ను జైలుకు పంపి భయపెట్టాలని చూస్తే మేం భయపడం" అని మల్లికార్జున ఖర్గే అన్నారు.
'రాజ్యాంగాన్ని మార్చే అధికారం ఎవరికీ లేదు'కేంద్ర ప్రభుత్వ నియంతృత్వానికి వ్యతిరేకంగా విపక్షాల కూటమి పోరాడుతోందని దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్ అన్నారు. తన భర్తను జైలులో అంతమొందించేందుకు కాషాయ పాలకులు కుట్ర పన్నుతున్నారని ఆమె ఆరోపించారు. ప్రతిపక్ష నేతలు తప్పు చేశారని తేలకుండానే, జైల్లో పెట్టడం నియంతృత్వాన్ని తలపిస్తోందని సునీతా కేజ్రీవాల్ విమర్శించారు. బీజేపీ నేతలు పదే పదే రాజ్యాంగాన్ని మారుస్తామని అంటున్నారని, రాజ్యాంగాన్ని మార్చే అధికారం ఎవరికీ లేదని ఆర్జేడీ అగ్రనేత తేజస్వీ యాదవ్ తెలిపారు."బీజేపీ నేతలు పదే పదే రాజ్యాంగాన్ని మారుస్తామని అంటున్నారు. ఇది బాబాసాహెబ్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం ఎవరో బాబా రాసినది కాదు. బిహార్‌లో కూడా వారి (బీజేపీ) మంత్రులు రాజ్యాంగాన్ని మారుస్తామని చెబుతున్నారు. మాట్లాడేముందు ఒకసారి ఆలోచించండి. రాజ్యాంగాన్ని మార్చాలని ఆలోచిస్తే దేశ ప్రజలు మిమ్మల్ని అంతం చేస్తారు."అని తేజస్వీ యాదవ్ అన్నారు.'కేజ్రీవాల్‌ను చంపాలనుకుంటున్నారు'"అరవింద్ కేజ్రీవాల్‌కు అధికార కాంక్ష లేదు. దేశానికి సేవ చేయాలనే కోరిక ఉంది. దేశాన్ని తొలిస్థానంలో నిలబెట్టాలనుకుంటున్నారు. చదువుకున్న వారు రాజకీయాల్లోకి రాకపోతే దేశం ఎలా అభివృద్ధి చెందుతుంది. చాలా మంది రాజకీయాలు నీచమైనవని అంటున్నారు. ఇప్పుడు జైలులో కేజ్రీవాల్ ఆహా రంపై కెమెరా ఉంది. ఆయనకు పంపిన ఆహారంలోని ప్రతి చిన్న పదార్థాన్ని పరిశీలిస్తున్నారు. కేజ్రీవాల్ షుగర్ వ్యాధిగ్రస్థులు. ఆయన గత 12 సంవత్సరాలుగా ప్రతిరోజూ 50 యూనిట్ల ఇన్సులిన్ తీసుకుంటున్నారు. కానీ జైలులో ఆయనకు ఇన్సులిన్ ఇవ్వడం లేదు. కేజ్రీవాల్‌ను చంపాల నుకుంటున్నారు" అని కేజ్రీవాల్ సతీమణి సునీత ఆరోపించారు. కేజ్రీ, హేమంత్‌కు కుర్చీలువిపక్ష కూటమి రాంచీలో నిర్వహించిన బహిరంగ సభలో 28 ప్రతిపక్ష పార్టీలు పాల్గొన్నాయి. ఇక జైల్లో ఉన్న దిల్లీ సీఎం కేజ్రీవాల్, ఝార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్‌ల కోసం సభా వేదికపై ప్రత్యేకంగా ఖాళీ కుర్చీలు ఉంచారు. వేదిక బయట ఈ ఇద్దరు నాయకుల భారీ కటౌట్‌లను ఏర్పాటు చేశారు. కార్యకర్తలు వీరికి మద్దతుగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# కేరళలో బర్డ్ ఫ్లూ కలకలం..

## - కోయింబత్తూరులో హై అలర్ట్..!

అలప్పుజా (ప్రజామంటలు): కేరళ రాష్ట్రం అలప్పుజా జిల్లాలోని రెండు గ్రామాల్లో బర్డ్ ఫ్లూ కలకలం రేగడంతో తమిళనాడులోని కోయింబత్తూరు జిల్లా పరిపాలనా యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లావ్యాప్తంగా హైఅలర్ట్ ప్రకటించింది. కేరళ సరిహద్దుల్లోని 12 చెక్‌పోస్టుల దగ్గర నిఘాను కట్టుదిట్టం చేసింది. కేరళలోని అలప్పుజా జిల్లాతో తమిళనాడులోని కోయింబత్తూరు జిల్లా సరిహద్దు కలిగి ఉండటంతో అధికారులు ఈ జాగ్రత్తలు తీసుకున్నారు.అయితే కేరళ నుంచి బర్డ్ ఫ్లూ జిల్లాలోకి ప్రవేశించకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టామని, ఇందులో జిల్లా ప్రజలు అంతగా భయపడాల్సింది ఏమీ లేదని కోయింబత్తూరు పరిపాలనా యంత్రాంగం ప్రకటించింది. కేరళ ప్రభుత్వం అలప్పుజాలోని బాతుల్లో హెచ్1ఎన్1 రకం బర్డ్ ఫ్లూను గుర్తించింది. ఆ బాతుల బ్లడ్ శాంపిల్స్‌ను పరీక్షల కోసం భోపాల్‌లోని 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హై సెక్యూరిటీ యానిమల్ డిసీజెస్'కు పంపింది.ఇదిలావుంటే కేరళ నుంచి కోయింబత్తూరులోకి ప్రవేశించే వాహనాలను పూర్తిగా శానిటైజ్ చేస్తున్నామని జిల్లా అధికార యంత్రాంగం తెలిపింది. ప్రత్యేకించి వలయార్, వెలంతవాలమ్, మీనాక్షిపురం, గోపాలపురం చెక్‌పోస్టుల దగ్గర నిఘాను పెంచినట్లు వెల్లడించారు. పౌల్ట్రీ రవాణాకు సంబంధించిన వాహనాలను కేరళ నుంచి జిల్లాలోకి అనుమతించడం లేదని చెప్పారు.జిల్లాలోని 1252 పౌల్ట్రీలను చాలా దగ్గరి నుంచి పర్యవేక్షిస్తున్నామని కోయింబత్తూరు పాలనా యంత్రాంగం తెలిపింది. ఇక్కడి కోడి మాంసం తినడం వల్ల ఎలాంటి ప్రమాదం లేదని స్పష్టం చేసింది. అయితే సగం ఉడికిన కోడి మాంసం, హాఫ్ బాయిల్డ్ కోడిగుడ్లను తినకూడదని హెచ్చరించింది. చికెన్‌ను గానీ, గుడ్లను గానీ బాగా ఉడికించి తినాలని సూచించింది.

# తడిచిన ధాన్యం కొనాలి - హరీశ్ డిమాండ్

సిద్దిపేట (ప్రజామంటలు):
రైతులు అధైర్యపడొద్దని.. ఆరుగాలం కష్టపడి పండించిన వడ్లను తక్కువ ధరకు అమ్ముకోవద్దని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే మంత్రి హరీశ్‌రావు సూచించారు. సిద్దిపేట నియోజకవర్గం పెద్ద కోడూర్ గ్రామ పరిధిలోని మెట్టుబండల వద్ద కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. రూ.2,203 మద్దతు ధర ఇప్పిస్తానని.. తక్కువ ధరకు అమ్ముకోవద్దన్నారు. అధికారులతో మాట్లాడి అండగా ఉంటానన్నారు. రైతులు అధైర్య పడొద్దన్నారు.అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో, డీఎం సివిల్ సప్లయ్ ఐకేపీ అధికారులతో మాట్లాడారు. వెంటనే వడ్ల కొనుగోలు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. 15 రోజుల నుండి వడ్లు పెట్టుకొని ఇక్కడే ఉంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు 15 రోజులుగా కేంద్రంలో ధాన్యం ఉంచినా ప్రభుత్వం కొనడం లేదని.. వర్షంతో ధాన్యం తడిచిందని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే మద్దతు ధరకు ధాన్యం కొని రైతులను ఆదుకోవాలన్నారు. కేసీఆర్ హయాంలో ఇలాంటి కష్టాలు లేవని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కరెంటు లేక పంటలు ఎండిపోతున్నాయన్నారు. మోటార్లు కాలిపోతున్నాయని.. రైతుబంధు పడడం లేదని ఆరోపించారు.



# నాలుగు రోజుపాటు వానలు..

## - పలు ఎల్లో అలెర్ట్ జారీ

హైదరాబాద్ (ప్రజామంటలు):
తెలంగాణలో రాగల నాలుగు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆదివారం నుంచి సోమవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురిసే అవకాశం ఉందని వివరించింది.సోమవారం నుంచి మంగళవారం వరకు ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు నిజామాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డిలో వానలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం నుంచి బుధవారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. బుధవారం నుంచి గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్‌తో పాటు పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# ఇండియా కూటమిలో లుకలుకలు

## - ప్రధాని మోదీ

జైపూర్ (ప్రజామంటలు):
ఎన్నికలు పూర్తి కాకముందే ఇండియా కూటమిలో లుకలుకలు బయటపడుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు.లోక్‌సభ ఎన్నికల మొదటి దశ పోలింగ్ తర్వాత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రచారంలో దూకుడు పెంచారు. ఆదివారం(ఏప్రిల్21) రాజస్థాన్‌లోని జలోర్ ఎన్నికల సభలో మోదీ మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత



సోనియాగాంధీపై పరోక్షంగా సంచలన వ్యాఖ్యలు చేశారు.నేరుగా ఎన్నికల్లో పోటీ చేయలేని నేతలు కొందరికి రాజ్యసభకు వెళ్లేందుకు రాజస్థాన్ అడ్డాగా మారిందన్నారు.తొలుత దక్షిణాది నుంచి కేసీ వేణుగోపాల్, తర్వాత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ ఇప్పుడు మరో నేత రాజస్థాన్ నుంచి రాజ్యసభకు వెళ్లారని సోనియాగాంధీని ఉద్దేశించి మోదీ పరోక్షంగా వ్యాఖ్యానించారు.'కాంగ్రెస్ 60 ఏళ్లు అధికారంలో ఉంది. ఒకప్పుడు ఆ పార్టీ 400 సీట్లు గెలుచుకుంది.ఇప్పుడు కనీసం 300 సీట్లలో పోటీ చేయడానికి వాళ్లకు అభ్యర్థులే దొరకడం లేదు. తప్పులు చేసి చేసి ఈ పరిస్థితి తెచ్చుకున్నారు. ఇప్పుడు ఇండియా కూటమి పేరుతో అవకాశవాద కూటమి ఒకటి ఏర్పాటు చేశారు. కూటమిలోని పార్టీలే 25 శాతం సీట్లలో ఒకరిపై ఒకరు పోటీ చేస్తున్నారు. కాగా, జలోర్‌లో లోక్‌సభ ఎన్నికల రెండో దశలో భాగంగా పోలింగ్ ఏప్రిల్ 26న జరగనుంది.

# సర్వ మానవాళి జీవన వేదిక భూమి
# నేలతల్లి ఆరోగ్యమే జీవరాశుల సంక్షేమం




## ఏప్రిల్ 22 ప్రపంచ ధరిత్రీ దినోత్సవం..

కోట్లను సంవత్సరాలకు పూర్వమే ఎన్నో అనుకూల పరిస్థితుల కారణాన ఈ భువిపై వృక్షాలు, సకల జీవరాశులు ఆవిర్భవించి ఒకదానిపై ఒకటి ఆధారపడి జీవావరణ వ్యవస్థను ఏర్పరచి జీవవైవిధ్యాన్ని కాపాడుకుంటూ చక్కగా మనుగడ సాగిస్తున్నాయి.
ఈ జీవనానికి గాలి, నీరు, నేల, సూర్యుడు నుండి వచ్చే వేడి, వాతావరణం మధ్య సమతుల్యత అవసరం. మనిషి తన అవసరం మేరకు వీటిని ఉపయోగించినంత వరకు హాయిగా ఉన్నాడు. ఎప్పుడైతే అవసరానికి మించి తన స్వార్థానికి వీటిని వినియోగించడం ప్రారంభించాడో అప్పుడే మన పతనానికి తెలియకుండానే బీజాలు పడ్డాయి. ఆ బీజాలే మానవాళి మనుగడకు సవాళ్లు విసురుతున్నాయి. పారిశ్రామిక విప్లవం మంచితో పాటుగా చెడుని కూడా కాలుష్యం రూపంలో తీసుకువచ్చింది. దీని ఫలితాన్ని మనం ఇప్పుడు అనుభవిస్తున్నాం.

**ఏప్రిల్ 22 ప్రాధాన్యత:**
ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కలిగించే ఉద్దేశ్యంతో 1970 నుండి ప్రతీ సంవత్సరం ఏప్రిల్ 22 న ఒక్కో సంవత్సరం ఒక్కో నేపథ్యం (థీమ్)తో జరుపుకుంటారు. ఈ సంవత్సరం నేపథ్యం ప్లానెట్ వెర్సెస్ ప్లాస్టిక్. ఇది ఒక రోజు కాదు, ఉద్యమం.

**మన దేశంలో కాలుష్యం:**
ప్రపంచంలోని టాప్ 50 అత్యంత కాలుష్య నగరాల నివేదిక జాబితాలో 42 నగరాలు మనదేశంలో ఉన్నాయి. 2023లో బెగుసరాయ్ అత్యంత కలుషితమైన మెట్రోపాలిటన్ ప్రాంతం, ఆ తర్వాత గౌహతి, ఢిల్లీలు ఉన్నాయి. స్విస్ ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ సంస్థ ఐక్యు ఎయిర్ విడుదల చేసిన నివేదిక ప్రకారం 2023లో బంగ్లాదేశ్ , పాకిస్తాన్ తర్వాత భారతదేశం మూడవ అత్యంత కాలుష్య దేశంగా ప్రకటించబడింది.

**ప్లాస్టిక్ కాలుష్యం:**
140 కోట్ల జనాభా కలిగిన మన దేశం వార్షికంగా 34 లక్షల టన్నుల కంటే ఎక్కువ ప్లాస్టిక్ వ్యర్థాలను ఉత్పత్తి చేస్తోంది. దేశంలోని 60 ప్రధాన నగరాలు రోజుకు 4079.56 మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలను ఉత్పత్తి చేస్తున్నాయి. ఇందులో 30 శాతం మాత్రమే రీసైకిల్ చేయబడుతోంది. గ్రూప్ ఎర్త్ యాక్షన్ ఇటీవలి నివేదిక ప్రకారం ప్రపంచంలోని 60 శాతం ప్లాస్టిక్ వ్యర్థాలకు బాధ్యత వహించే ప్రపంచంలోని మొదటి పన్నెండు దేశాలలో భారతదేశం ఒకటి. సరిగ్గా రీసైకిల్ చేయబడని, కాల్చివేయబడని లేదా మూసి వున్న పల్లపు ప్రదేశాలలో ఉంచబడిన ప్లాస్టిక్లను మిస్ మేనేజ్డ్ వ్యర్థాలు అని అంటారు. ఇవి చైనా, అమెరికా ఉత్పత్తి చేస్తున్న మిస్ మేనేజ్డ్ వ్యర్థాలలో వరుసగా ఐదవ, మూడింట ఒక వంతుగా ఉన్నాయి. ప్లాస్టిక్ ఓవర్‌షూట్ డే అనేది వ్యర్థ పదార్థాల నిర్వహణ వ్యవస్థ నిర్వహించగలిగే దానికంటే ఎక్కువగా ఉత్పత్తి అయ్యే ప్లాస్టిక్ వ్యర్థాల పరిమాణం ఊహించిన రోజును సూచిస్తుంది. నివేదిక ప్రకారం, ఈ సంవత్సరం సెప్టెంబర్ 5, 2024 న ప్రపంచం ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణను అధిగమించే అవకాశం ఉంది. భారతదేశం తన ప్లాస్టిక్ ఓవర్‌షూట్ డేని ఏప్రిల్ 23న చేరుకుంటుందని భావిస్తున్నారు. నివేదిక ప్రకారం, పన్నెండు దేశాలు చైనా, భారతదేశం, రష్యా, బ్రెజిల్, మెక్సికో, వియత్నాం, ఇరాన్, ఇండోనేషియా, ఈజిప్ట్, పాకిస్తాన్, యునైటెడ్ స్టేట్స్, టర్కీ ప్రపంచంలోని 60 శాతం ప్లాస్టిక్ వ్యర్థాలకు బాధ్యత వహిస్తున్నాయి. ప్రతి వ్యక్తికి 147.7 కిలోల వార్షిక వ్యర్థాల ఉత్పత్తితో బెల్జియం ప్రపంచంలో తలసరి ప్లాస్టిక్ వ్యర్థాలను ఉత్పత్తి చేసే అగ్రస్థానంలో ఉంది. 2021 నుండి ప్రపంచ ప్లాస్టిక్ వ్యర్థాల ఉత్పత్తి 7.11 శాతం పెరిగింది. ప్రపంచంలో ప్లాస్టిక్ ఉత్పత్తి రెట్టింపు అవుతుందని 2040 నాటికి ప్లాస్టిక్ కాలుష్యం మూడు రెట్లు పెరుగుతుందని అంచనా. ఈ సంవత్సరం గ్లోబల్ ప్లాస్టిక్ వ్యర్థాల ఉత్పత్తి 22 కోట్ల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలుగా అంచనా వేయబడింది, ఇందులో 7 కోట్ల టన్నులు పర్యావరణాన్ని కలుషితం చేసే మిస్ మేనేజ్డ్ ప్లాస్టిక్ వ్యర్థాలు. మన దేశంలో తలసరి ప్లాస్టిక్ వ్యర్థాల ఉత్పత్తి ప్రపంచంలోనే అత్యల్పంగా ఉంది. ఇది సంవత్సరానికి తలసరి 8 కిలోలు. 2024లో భారతదేశం అంచనా వేసిన మిస్ మేనేజ్డ్ వ్యర్థాలు 74 లక్షల టన్నులు. ఇది చాలా ఎక్కువ. భారతదేశం ఈ సంవత్సరం సగటున 3,91,879 టన్నుల మైక్రోప్లాస్టిక్‌లను పర్యావరణంలోకి 31,483 టన్నుల రసాయన సంకలనాలను జలమార్గాలలోకి విడుదల చేస్తుందని అంచనా వేసినట్లు నివేదిక పేర్కొంది. ప్లాస్టిక్ కాలుష్యం అనేది ప్రపంచ సమస్య. ప్రపంచం 40 కోట్ల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్‌ను ఉత్పత్తి చేసింది. ముందరి సంవత్సరంతో పోలిస్తే 1.6% పెరుగుదల ఉంది. 1950లో కేవలం 20 లక్షల టన్నుల నుండి సంవత్సరానికి 8% చొప్పున పెరుగుతోంది. ప్రస్తుత విధానాలలో మార్పులు లేకుండా, ప్రపంచ ప్లాస్టిక్ వ్యర్థాల ఉత్పత్తి 2060 నాటికి మూడు రెట్లు పెరిగి ఒక బిలియన్ మెట్రిక్ టన్నులకు పెరుగుతుందని అంచనా వేయబడింది. స్వతహాగా ప్లాస్టిక్ విషపూరితం కాదు. ముప్పు అంతా వాటి వ్యర్థాల వలనే. ప్లాస్టిక్ భూమిలో కలవడానికి సుమారు వెయ్యి సంవత్సరాలు పడుతుంది. దీని మూలంగా నేల కాలుష్యం జరిగి భూగర్భ జలాలు విష పూరితం అవుతున్నాయి. కాల్చితే పర్యావరణ కాలుష్యము జరుగుతుంది. పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది.ప్రతీ సంవత్సరం 80లక్షల టన్నుల కంటే ఎక్కువ ప్లాస్టిక్ సముద్రాలలో కలుస్తుంది. సముద్ర ఉపరితలం లో 40 శాతం ప్లాస్టిక్ చెత్తతో కప్పబడి ఉన్నదని, ఇది ఇలా కొనసాగితే 2030 సంవత్సరం నాటికి సముద్రంలో చేపలకంటే ఎక్కువ ప్లాస్టిక్ ఉంటుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలును సముద్రం లో వున్న జంతువులు , చేపలు శరీరంలోనికి ప్రవేశించి పర్యావరణానికి ఎంతో హాని కల్గిస్తున్నాయి. రీసైకిల్ గా భావించే ప్లాస్టిక్ లలో పూర్తిగా ప్లాస్టిక్ అదృశ్యం కావడం లేదు. ఇవి చిన్న చిన్న ముక్కలుగా విచ్ఛిన్నం అవుతున్నాయి. వీటినే నానో ప్లాస్టిక్ , మైక్రో ప్లాస్టిక్ లని పిలుస్తున్నారు. ఇవి 5 మిల్లీ మీటర్లు 100 నానో మీటర్లు వ్యాసం కల్గిన ఉన్న ప్లాస్టిక్ ముక్కలు. మానవుని జుత్తు కంటే పది వంతులు సన్నంగా వుంటాయి. ఇవి సౌందర్య సాధనాలు, పెయింట్స్ తయారీలో, నీటి సీసాలు, ప్లాస్టిక్ సంచులు విచ్ఛిన్నం చేయడం వలన ఏర్పడతాయి. నెదర్లాండ్ జర్నల్ ఎన్విరాన్మెంట్ ఇంటర్నేషనల్ నివేదికలో శీతల పానీయాల ప్లాస్టిక్ బాటిల్సులో పి.ఇ.టి, ఆహార ప్యాకింగ్లకి ఉపయోగించే పాలీస్టరీన్, వివిధ రకాల ప్యాకింగ్ ల కొరకు ఉపయోగించే పాలీథిలీన్లు ఉన్నట్లు తెలిపింది. పక్షులు, చేపలు మరియు క్షీరదాలు ప్లాస్టిక్ శకలాలను పొరపాటున ఆహారంగా తీసుకుంటున్నాయి. ఇది అంతర్గత గాయాలు, మరణాలకు దారి తీస్తుంది. నీరు, మొక్కలు, చేపల్లో మైక్రో ప్లాస్టిక్లు ఉంటున్నాయి. ఇవి మన రక్తం లో చేరి మనకు ప్రమాదాలను కలిగిస్తున్నాయి. ఇవి మనం పీల్చే గాలిలో, తినే ఆహారం లో ఉంటున్నాయి. వీటివలన మన శరీరంలో హార్మోన్ల సమతుల్యత, పునరుత్పత్తి సమస్యలు, కేన్సర్ వచ్చే అవకాశం ఉంది. ప్లాస్టిక్ వ్యర్థాలు నీటి వనరులను, డ్రైనేజీ వ్యవస్థలకు అంతరాయం కలిగిస్తాయి. పట్టణ ప్రాంతాల్లో వరదలకు దోహదం చేస్తాయి.

**మన దేశంలో చట్టాలు:**
చెత్తపోగుపడే అవకాశం ఎక్కువగా ఉన్న సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వస్తువులను 1 జులై 2022 నుండి కేంద్రం నిషేధించింది. వీటిలో ఇయర్ బడ్స్, ప్లాస్టిక్ పుల్లలు కలిగిన బెలూన్లు, ప్లాస్టిక్ జెండాలు, క్యాండీ పుల్లలు, ఐస్‌క్రీమ్ పుల్లలు, అలంకరణ కోసం పోలిస్టైరిన్ (థర్మోకోల్) ప్లేట్లు, కప్పులు, గ్లాసులు, ఫోర్కులు, స్పూన్లు, కత్తులు, స్ట్రాలు, ట్రేలు, స్వీట్ బాక్సుల చుట్టూ వేసే ప్యాకేజింగ్ ఫిల్మ్‌లు, ఆహ్వాన పత్రికలు, సిగిరెట్ ప్యాకెట్లు, 100 మైక్రాన్ల కన్నా తక్కువ గల ప్లాస్టిక్ లేదా పివిసి బ్యానర్లు ఉన్నాయి. డెబ్బై ఐదు మైక్రాన్లకన్నా తక్కువ గల ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల ఉత్పత్తి, దిగుమతి, స్టాకింగ్, పంపిణీ, అమ్మకాలను 30 సెప్టెంబర్ 2021 నుంచి నిషేధించగా వంద మైక్రాన్లు, ఇరవై మైక్రాన్లకన్నా తక్కువ మందంగల వాటిని 31 డిసెంబర్ 2022 నుంచి నిషేధించింది.

**పరిష్కారాలు:**
ప్రభుత్వ విధానాలు శిక్షల కంటే ఈ విపత్తును పరిష్కరించడానికి అవసరమైన విధానాన్ని తీసుకురావాలి.రెడ్యూస్(తగ్గించడం ), రేఫ్యూజ్ (తిరస్కరించడం), రీయూజ్ (పునర్వినియోగం), రీసైకిల్ (మరల్ ఉత్పత్తికి వాడటం), మరియు రిమూవ్ (తొలగించడం) ఐదు ఆర్ ల పద్ధతి ఉపయోగించాలి. ఒకసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువుల తయారీ, వినియోగాన్ని నివారించాలి. తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ సంచులను నిషేధించాలి. ప్లాస్టిక్ కి బదులు గా కాగితాన్ని , గుడ్డ సంచులను, గాజు సీసాలని ఉపయోగించాలి. హానికరమైన ప్లాస్టిక్ లు ఉపయోగించే అన్ని పరిశ్రమలను మూసి వేయించాలి. నీరు త్రాగడానికి ప్లాస్టిక్ సీసాలకు బదులుగా స్టీల్ సీసాలు, రాగి సీసాలు, గాజు సీసాలు, ఫ్లెక్సీలకు ప్రత్యామ్నాయంగా గుడ్డని , ప్లాస్టిక్ విస్తారాకులుకు బదులుగా ఆకులతో చేసిన విస్తర్లు వాడాలి. పదార్థాలు నిలువ చేయడానికి మోడిఫైడ్ అట్మాస్పియర్ (యం.ఎ.పి) పద్ధతిలో ఆహార పదార్థాలు నిలువా ఉంచొచ్చు. ఐతే ఒక్కసారిగా ప్లాస్టిక్ ను నిషేధించలేము. దీనిపైన ఆధార పడే ఉద్యోగులు రోడ్డున పడతారు. ఈ పరిశ్రమల నుండి వచ్చే ఆదాయం కోల్పోతాం. ప్రత్యామ్నాయాలను అన్వేషించి మరోరంగంలో ఆదాయం వచ్చేటట్లు ప్రభుత్వాలు చూసుకోవాలి. ప్రభుత్వం ఒక్కటే ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఆపలేదు. బాధ్యత గల పౌరులుగా మనం కూడా బాధ్యత తీసుకోవాలి. ప్లాస్టిక్ కాలుష్యం, వాటి వలన మనకు జరిగే హానిని, ప్రజలకు ప్రసార సాధనాల ద్వారా , పత్రికలు గుండా అవగాహన కల్గించాలి.



-జనక మోహన రావు దుంగ
అధ్యాపకుడు,
8247045230